# లేఖనాలను వ్యాఖ్యానించడము అను పద్ధతి యొక్క ప్రారంభము

"బాలుడు నడువవలసిన త్రోవను ఆతనికి నేర్పుము. వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు" అని సామెతలు 22:6 చెప్తుంది (RSV). రచయిత చెప్పిన దానిని గ్రహించడం కాదు గాని, ఇందులో అతని ఉద్దేశం ఏమిటి?

"అంటే, మన పిల్లలకు మంచిని చేయడమును నేర్పించి వారిని క్రైస్తవ పెంపకంలో పెంచితే వారు క్రైస్తవులయి నమ్మకస్థులైయుంటారన్నది దీని అర్థం" అని కొంతమంది అనవచ్చు. అలాకాదు, "ఒక చిన్న పిల్లవాడికి మంచిని బోధించినా గాని అతడు దేవుని విడిచి పెట్టగలడు. కానీ అతడు *పెద్దవాడయినప్పుడు* విశ్వాసమునకు తిరిగి వచ్చి దానినుండి తొలగిపోడు అని అర్థం" అని కొంతమందంటారు. అయితే "ఇది బాలుడిని శిక్షణలో పెంచడం గురించి చెప్పడం గురించి కాదు కానీ, మనం ఒక బాలుడికి సరిపడిన వృత్తి లేదా విధానంలో పెంచితే, అతడు అందులోనే సంతోషంగా ఉండగలడు అని దీని అర్థం" అని మరికొంతమంది చెప్తుంటారు. ఎవరు సరిగ్గా చెప్పారు? వీరు సరిగ్గా చెప్పారనుటకు మనకు ఆధారం ఏమిటి?

సామెతలు 22:6 వాక్యభాగం మార్చడానికి వీలులేని స్థితిని గుర్తించుటలేదన్న విషయాన్ని చెప్పుటకు అనేక కారణాలను మనం చూపించవచ్చు. (మనం దీన్ని ఇదివరకే ఎన్నోసార్లు ప్రసంగంలో ఉదహరించినాగాని!)[1] ఈ కారణాలలో ఒక మంచి కారణమేమంటే, ఇది ఒక సామెత మాత్రమే. జీవితం గురించి చెప్తున్న ఒక మామూలు సామెత ఇది. ఇది ధర్మశాస్త్ర విధికాదు.

ఒక వాక్యభాగమును చదువుతున్నప్పుడు దాని అర్థాన్ని గ్రహించడానికే మనం ప్రయత్నిస్తుంటాము. ఈ ప్రయత్నాన్ని "వ్యాఖ్యానం" అని అంటారు. వాక్య భాగ అర్థమును గ్రహించడానికి ప్రయత్నించడం, వ్యాఖ్యానించడం; వాక్యమును సరియైన రీతిలో ఎలా వ్యాఖ్యానించాలన్న విషయాన్ని ఈ పుస్తకంలో మూడు భాగాలుగా నేర్చుకుంటాము. మొదటి రెండు భాగాలలో, వాక్య భాగ నేపథ్యాన్ని అనుసరించి ఎలా వ్యాఖ్యానించాలో చూద్దాము. ఇక మూడవ భాగంలో వాక్యభాగమును మన జీవితాలకు, ప్రస్తుత మన పరిస్థితులకు ఎలా అన్వయించుకోవాలో నేర్చుకుందాము. ఈ పరిచయ పాఠములో వ్యాఖ్యానం యొక్క "ఎందుకు" మరియు "ఏమిటి" లను గురించి చూద్దాము.

### వ్యాఖ్యానమును ఎందుకు నేర్చుకోవాలి?

బైబిలును వ్యాఖ్యానించనవసరం లేదని బైబిలు విశ్వాసులు తరచుగా చెప్తుంటారు. "ఈ వాక్య భాగమునకు వ్యాఖ్యానం అవసరం లేదు. కేవలం అన్వయింపు ఒక్కటే చాలు" అని ఒక బోధకుడు చెప్తుండేవారు. "బైబిలు దానికదే వ్యాఖ్యానించుకుంటుంది" అని లేదా, "అదే

ఏం చెప్తుందో దాని అర్థం అదే లేదా దాని అర్థాన్ని అది చెబుతుంది" అని ఒక తరగతి వారు అంటారు. ఏదేమైనా, వీటన్నిటిని బట్టి వ్యాఖ్యానం అవసరం అన్న భావనే కలుగుతుంది.

ఈ వ్యాఖ్యానాల్లో అభినందించదగ్గ విషయం ఒకటుంది. ఇటువంటి మాటలు చెప్పే వారి ప్రకారం. బైబిలు దేవుని నుండి వచ్చినదే (2 తిమోతి 3:16, 17), అది చదువరికి అన్వయించబడుతుంది. వాక్యం సామాన్యునికి అర్థమవుతుంది. అలాగాక, లేఖనాలను మనం నిజంగా అర్థం చేసుకోవాలంటే (వ్యాఖ్యానం యొక్క ఉద్దేశం), వ్యాఖ్యానం యొక్క ఖచ్చిత పద్ధతులను మనం అర్థం చేసుకోవాలి.

లేఖనాలను వ్యాఖ్యానించడంలో ప్రభవాత్మక పద్దతులను కలిగియుండాల్సిన ఆవశ్యకత ఉందా?

1. *ఎందుకంటే దేవుడు మనతో మాట్లాడాడు.* దేవుడు మనతో మాట్లాడాడు కాబట్టి, ఖచ్చితంగా ఆయన మనతో మాట్లాడింది మనం గ్రహించాలి – ఆయన మాట్లాడినదానిని సరిగ్గా గ్రహించాలి. ఉదాహరణకు, వాక్యంలోని ప్రతి పదం దైవావేశితమైనది కాదు అని నమ్మే బైబిలు పండితులు, వాక్యమంతయు దైవావేశితమని నమ్మేవారికంటే ఎక్కువగా వాక్యం యొక్క ఖచ్చిత అర్థాన్ని గ్రహించుటకు ప్రయత్నిస్తుంటారు.[2] ఒక వాక్యభాగం యొక్క సరాసరి అర్థం గ్రహించి మనం సరిపెట్టుకుంటే వారు మాత్రం ఒకే పదం, ఒక వాక్యం యొక్క ఖచ్చిత అర్థం కొరకు ఎంతో శ్రమ పడుతుంటారు. బైబిలు, దేవుని వాక్యం అన్న మన నమ్మకం ద్వారా వాక్యంలో ఆయన మన కొరకు ఏం చెప్పున్నారోయని బోధపడుతుంది.

2. *ఎందుకంటే వ్యాఖ్యానం యొక్క సర్వసాధారణతనుబట్టి.* మనమందరం లేఖనాలను వ్యాఖ్యానిస్తుంటాము. మనం వాక్యమును చదివినప్పుడు వ్యాఖ్యానంలోని ఏదో ఒక పద్ధతిని అనుసరించి దాని అర్థమును గ్రహించుటకు ప్రయత్నిస్తుంటాము. కాబట్టి మనం వాక్యాన్ని వ్యాఖ్యానించామా లేదా అన్నది ఇక్కడ ప్రశ్నకాదు కాని వాక్యాన్ని సరిగ్గా వ్యాఖ్యానించామా లేదా అన్నదే ప్రశ్న![3]

3. *ఎందుకంటే సంభాషణల లేదా భావ వ్యక్తీకరణ కష్టసాధ్యమును బట్టి.* భావవ్యక్తీకరణ అనేది కొన్నిసార్లు సవాలుగానుంటుంది. మన భార్యలను లేదా భర్తలను అర్థంచేసుకోవడంలో మనం ఎన్నిసార్లు విఫలమయ్యాము? కొంత మంది సోదరులు అదే అభిప్రాయం గురించి చెప్పినా గాని, ముగింపులో భిన్నమైన ముక్తాయింపులను ఇవ్వడమును గమనిస్తే వాక్యమును అర్థంచేసుకోవడంలోని కష్టసాధ్యమును మనం అర్థంచేసుకోవచ్చు. ఇతరులు చెప్పిన దానిని, రాసిన దానిని అర్థంచేసుకోవడానికి ఎంతో కృషి అవసరం.

4. *విభిన్న సంస్కృతుల భావ వ్యక్తీకరణ విభిన్నతను బట్టి! భావ వ్యక్తీకరణకే కష్టతరంగా ఉంటే, విభిన్న సంస్కృతుల నేపథ్యంలోని భావ వ్యక్తీరణ మరింత కష్టతరంగా ఉంటుంది.*[4] వాక్యంలో మనకు కనబడుతున్నది భిన్న సంస్కృతుల భావ వ్యక్తీకరణ. ఎన్నోవేల మైళ్ళ దూరంలో, ఎన్నోవేల సంవత్సరాల క్రితం నాటి సంస్కృతులను, ప్రజలను గురించి మనకు ఇది చెప్తుంది. ఇది మనకంటే భిన్నమైనది. దేవుడు తన వాక్యాన్ని మనకు మనుష్యుల భాషలో, మానవ కోణంలో అందించాడు. కాబట్టి మనం ఒక వాక్యభాగాన్ని చదవుతున్నప్పుడు ఆ వాక్య భాగం యొక్క చారిత్రిక, సాంస్కృతిక నేపథ్యాన్ని మనం గమనించాలి.

ఉదాహరణకు, అబ్రాహాము తన భార్య శారా నిమిత్తం హిత్తీయుడైన ఎఫ్రోను నుండి శ్మశానభూమిని కొనడమును గురించి ఆదికాండము 23లో చూస్తున్నాము. తాను కొంత భూమిని

కొనాలనుకుంటున్నాని అబ్రాహాము చెప్పినప్పుడు ఎఫ్రోను ముందుగానే రాగా, అబ్రాహాము యొక్క ద్రవ్యమును అతడు తిరస్కరిస్తాడు అలాగాక అబ్రాహాము దానిని ద్రవ్యముతో కొనడానికి మొగ్గు చూపుతాడు. చివరికి ఎఫ్రోను – అయ్యా నా మాట వినుము. ఆ భూమి నాలుగు వందల తులముల వెండి చేయును. నాకు నీకు అది ఎంత? మృతిబొందిన నీ భార్యను పాతి పెట్టుము" అని అన్నాడు (ఆదికాండము 23:15; NRSV). తరువాత అబ్రాహాము నాలుగు వందల తులముల వెండిని ఇచ్చి కొన్నాడు. వారి సంభాషణలో ఏం జరిగింది? అబ్రాహాముకు తన పొలమును ఇస్తానన్నప్పుడు ఎఫ్రోను నిజాయితీగానే వ్యవహరించాడా? అప్పటికాలంలో ప్రజలు ఇలాగే బేరాలు ఆడేవారు. ఈనాడు ప్రజలు కొనుటకు, అమ్ముటకు చేసే బేరంతో పోల్చితే ఇది భిన్నంగా కనబడుతుంది. మన సాంస్కృతిక నేపథ్యమును బట్టి ఈ బేరమును లేదా సంభాషణను మనం వ్యాఖ్యానించితే మనం తప్పుగా దీన్ని అర్థంచేసుకుంటాం.

5. *ఎందుకంటే తప్పుడు వ్యాఖ్యానాలు తరచుగా చేయబడుతుంటాయి కాబట్టి.* వాక్యంలో లోతుగానున్న మనమే ఒక్కోసారి వాక్యమును అర్థం చేసుకోవడంలో విఫలమవుతుంటాము అనగా, దానిని వ్యాఖ్యానించడంలో విఫలమవుతుంటాము.

వాక్యము ఎలా అపార్థం అవుతుందనుటకు సామెతలు 22:26ను ఇదివరకే మనం ఉదాహరణగా చూసాము. దీనికి మరో ఉదాహరణ హెబ్రీయులకు 12:23ను కూడా చూడవచ్చు. ఇది "పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమును" గురించి చెప్తుంది. కొలస్సీయులకు 1:18లో "మృతులలో లేచుటయందు ఆది సంభూతుడుగా" యేసుని గురించి చెప్పబడినది కాబట్టి ఇక్కడ "జ్యేష్ఠుడు" అన్నమాట యేసును సూచిస్తుందా? హెబ్రీయులకు 12:23లో "జ్యేష్ఠులు" అన్న మాట బహువచనంలో వాడబడింది కాబట్టి క్రీస్తును సూచించుట లేదు. ఇది గ్రీకులో తెలుగులో స్పష్టంగా ఉంది కానీ ఇంగ్లీషులో మాత్రం వాక్యభాగాన్ని మొత్తం చదివితే అర్థమవుతుంది. ఇంగ్లీషులో "పరలోకమందు వ్రాయబడియున్నవారు" జ్యేష్ఠులు అని చెప్తుంది కాబట్టి ఇక్కడ "జ్యేష్ఠులు" బహువచన పద రూపం.

ఈ రెండు ఉదాహరణలను బట్టి లేఖనాలను మరింత జాగ్రత్తగా పరిశీలించాలని అర్థమవుతుంది. వాక్యమును సరిగ్గా, అర్థంచేసుకోవాలంటే, దాని గురించి మనం సహజంగా ఉంటున్న విషయం లేదా దానిని గురించి మనకు బోధింపబడిన విషయాన్ని ప్రమాణికంగా తీసుకోకూడదు. దేవుని వాక్యాన్ని ఏవిధంగా వ్యాఖ్యానించాలో మనం నేర్చుకోవాలి అప్పుడు మనం దేవుని వాక్యాన్ని స్పష్టంగా గ్రహించగలము.

## వ్యాఖ్యానం యొక్క పని ఏమిటి?

"వ్యాఖ్యానం యొక్క పని" పాఠం చివరిలో ఇయ్యబడింది. ఇక్కడ వాక్యమును వ్యాఖ్యానించడం మరియు వాక్యముతో వ్యవహరించడములో మధ్యగల భేదము స్పష్టముగా ఇయ్యబడింది. వాక్యమును ధ్యాన పూర్వకంగా చదివి "ఈ వచనం నాకు ఎలాగు వర్తిస్తుంది?" అని ప్రశ్నించుకోవడంలో ఎంతో విలువ ఉంది. అయితే, వాక్యమును ధ్యాన పూర్వకంగా చదవడం, వాక్యాన్ని చదివి దాని మీద స్పందించడం అన్నవి వాక్యమును వ్యాఖ్యానించడంగా భావించకూడదు. వాక్యమును వ్యాఖ్యానిస్తున్నప్పుడు, వాక్యంలోని అర్థం ఏమిటన్నది మనం గుర్తిస్తాము కానీ, అది మనకు వ్యక్తిగతంగా అన్వయించబడుతుందా లేదా అది ఎలా అన్పించింది అన్న విషయాలను చూడము.

వాక్యమును అర్థం చేసుకోవడమును మనం ఎలా ప్రారంభించగలము? వాక్యమును వ్యాఖ్యానించునప్పుడు, ఒకదానికొకటికున్న సంబంధమును చూచునప్పుడు మనం మూడు ప్రశ్నలను సంధించుకోవాలి: (1) *ఈ వాక్యభాగం ఏమని చెప్తుంది?* (2) *దీని అర్థం ఏమిటి?* ప్రత్యేకంగా, దీనికి సమాధానం ఇచ్చేటప్పుడు దీని మొదటి పాఠకులకు ఏం అర్థాన్ని ఇచ్చింది అన్న ప్రశ్నవేసుకోవాలి. దీని మొదటి పాఠకులకు ఏం అర్థాన్ని ఇస్తుందో, దీని అసలు అర్థం అదే! (3) *ఇది ఏ విధంగా అన్వయించబడుతుంది?* ప్రతి వాక్య భాగం ఏదో ఒక రూపంలో మనకు సంబధించియుంటుంది? అది ఏ విధంగా మనకు ఉపకరిస్తుందన్న విషయాన్ని గ్రహించడం మన విధి! అది మనం తెలుసుకోదగ్గ చారిత్రక సత్యం కావచ్చు లేదా నేర్చుకొనదగ్గ ఒక మాదిరి కావచ్చు. బహుగా మనం నేర్చుకోదగ్గ ఒక సిద్ధాంతం కావచ్చు. మన జీవితంలో అనుసరించదగ్గ ఒక సూత్రం. విధి లేదా విధానం కావచ్చు.

మొదటి రెండు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా మూడవ దానికి సరైన సమాధానాన్ని సాధించలేము. కాబట్టి మనం ఒక వాక్య భాగమును వ్యాఖ్యానించునప్పుడు, మొదటిగా ఆ వాక్యభాగాన్ని దాని స్వీయ నేపథ్యంలోనే పరిశీలించాలి. అప్పుడు మొదటి పాఠకులకు అది ఎలాంటి అర్థం యిస్తుందన్న విషయం అవగతమవుతుంది. "వ్యాఖ్యానం" అను పదం యొక్క నిర్వచనం పరిధులు ఎంతవరకు అంటే ఇది వరకు మనం అపార్థం చేసుకున్న వాక్య భాగములను గురించి మళ్ళీ పునరాలోచించే వరకు! ఉదాహరణకు, "ఇంత సులభముగా క్రైస్తవుని చేయి జూచుచున్నావే" అని అగ్రిప్ప అన్నప్పుడు అతడు నిజంగానే, "సులభంగా మారిపోవుటకు ప్రయత్నించబడ్డాడా" (అపొస్తలుల కార్యములు 26:28)? అయితే అగ్రిప్ప అంత సులభంగా క్రైస్తవుడు అగుటకు యత్నించబడలేదని ఇతర తర్జుమాలు[5] తెలియజేస్తున్నాయి. వాక్య వచనమును దాని స్వంత నేపథ్యములో గ్రహించడం ద్వారా మానకు క్రొత్త అర్థాలు తెలుస్తాయి. అది ఆ వచన ప్రాముఖ్యతను మరింతగా గ్రహించేల చేస్తుంది. తరువాత ఆ వచనం మొదటి పాఠకులకు ఏ విధంగా అన్వయించబడిందో మనం నేర్చుకుంటాము. తరువాత అదే వాక్య భాగమునకు ఈనాడు ఏవిధంగా అన్వయించబడుతుందో చూస్తాము.

---

సూచనలు

[1]దీన్ని బోధించడమంటే, ధర్మశాస్త్రం మన పిల్లల్లో తమకుతాముగా ఆలోచించి నిర్ణయం తీసుకునే నైతిక భావనను లేకుండా చేయడమే! చిన్నతనంలో సన్మార్గం బోధించబడిన వ్యక్తి కూడా తప్పు చేస్తుంటాడు. [2]"అక్షరార్థ ప్రేరేపణ" అంటే, వాక్యంలోని ప్రతి పదం దైవావేశితమని చెప్పడం. దీన్నిబట్టి, దేవుడు వాక్యంలోని భావనలను గాకుండా ప్రతి పదాన్ని ప్రేరేపించి వ్రాయించాడని అది చెప్తుంది. [3]Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth,* 3d ed. (Grand Rapids, Mich.: Zondervan, 2003), 18-21. [4]బైబిల్లోని "నిత్యత్వం పదము" మరియు "చారిత్రిక వివరణ"కు మధ్యగల "రాపిడి" గురించి ఫీ మరియు స్టుపార్ట్ చెప్పారు (Ibid., 21). [5]"నన్ను ఇంత త్వరగా క్రైస్తవుడిని చేయాలని నీవు భావిస్తున్నావా?" అని NLT తర్జుమాలో ఉంది. "కొద్ది సమయంలోను నన్ను నీవు క్రైస్తవుని చేయ ప్రయత్నిస్తున్నావు" అని RSVలో ఉంది. "ఇంత తక్కువ సమయంలో నన్ను నీవు క్రైస్తవునిగా మార్చగలననుకుంటున్నావా?" అని NIVలో ఉంది.

## పదాల నిర్వచనములు

*వ్యాఖ్యానం.* "వ్యాఖ్యానం అంటే ఏమిటి"? "వ్యాఖ్యానం" అంటే "నిర్దిష్ఠంగా మాటను వివరించడం లేదా దాని అర్థమును స్పష్టం చేయడం" అని నిఘంటువు చెప్తుంది.[1] మనం వ్యాఖ్యానిస్తున్నప్పుడు మనం దాని అర్థమును గ్రహించుటకు ప్రయత్నిస్తున్నాము. అలాగే వాక్యమును వ్యాఖ్యానించునప్పుడు, మనం ఆ వాక్యభారం మొదటి పాఠకులకు ఏ అర్థంలో సందేశాన్నిచ్చింది, మరియు ఇది ఈనాడు మనకు ఏ సందేశాన్నిస్తుంది అన్న రెండు విషయాలను చూస్తాము. అప్పటి అర్థము, ఇప్పటి అర్థము రెండూ దీనిలో ఉంటాయి. మనం ఇందులో కొంతమంది జ్ఞానవంతులకు మాత్రమే అర్థమయ్యే నిగూఢార్థమును వెదకడం లేదుగాని, సాధారణ అర్థమును[2] ఇందులో వెదుకుతున్నాము.

*వ్యాఖ్యాన శాస్త్రం.* "వ్యాఖ్యాన శాస్త్రం" అనేది "వ్యాఖ్యానం" అను పదం యొక్క గ్రీకు మూలము (*hermeneia* or *hermeneuo,* "వ్యాఖ్యానించడం") వ్యాఖ్యానించడం నుండి వచ్చింది. గ్రీకు క్రొత్త నిబంధనలో ఈ పదం ఎన్నోసార్లు కనబడుతుంది.[3] ఇది గ్రీకు దేవతలలో ఒక దేవతయైన, దేవతల సందేశకుడు హెర్మెన్ పేరు మీద వచ్చింది. Bernard Ramm ప్రకారం, వ్యాఖ్యాన శాస్త్రం అంటే "బైబిలు వ్యాఖ్యానం యొక్క విధానం లేదా శాస్త్రము."[4] ఇది లేఖనముల అర్థమును సంగ్రహించడం మరియు ఆ అర్థమును ఈనాటి ప్రజలకు అన్వయించడం అన్న రెండు విషయాలకు సంబంధించినది. అయితే వాక్యపు అర్థాన్ని ప్రస్తుత ప్రజలకు అర్థమయ్యే విధంగా దీని మనం నేర్చుకుంటున్నాము.[5]

*Exegesis. "Exegesis"* అంటే ఏమిటి? ఇది గ్రీకులో రెండు పదాల కలయిక నుండి వచ్చింది. దీనికి "బయటకు కొనిపోవడం" అని అర్థము. దీన్ని ఖచ్చితంగా నిర్వచించాలంటే, "ఇది లేఖనముల అసలు అర్థాన్ని, ఉద్దేశ పూర్వక అర్థాన్ని గ్రహించుటకు చేసే క్రమబద్ధ, ప్రమాణిక అధ్యయనము. ఇది దీని మొదటి పాఠకులు, దీనిని వినిన విధానంలోనే మనమూ గ్రహించడం అలాగే వాక్య పదాలనే అసలైన అర్థాన్ని ఉద్దేశాన్ని వెలికి తీయడం"[6] అని చెప్పవచ్చు. కాబట్టి "exegesis," అంటే ఒక వాక్య భాగం యొక్క అర్థమును దాని నేపథ్యమును బట్టి రాబట్టాడు. దీని అసలు రచయిత, దీని అసలు పాఠకులకు ఏమని చెప్పనుద్దేశించాడు అన్నదానిని కనుగొనడం దీని విషయం.

వ్యాఖ్యానంలో రెండు విషయాలున్నాయి:

1. ఒక వాక్యభాగం వ్రాయబడనప్పుడు, దాని అర్థం ఏమిటన్నది గ్రహించడం (exegesis).
2. అర్థాన్ని మనము వ్రాయించడం. ఆ వాక్యభాగం ప్రస్తుతానికి ఏ అర్థాన్ని ఇస్తుందో గ్రహించడం (వ్యాఖ్యా శాస్త్రం).

అయితే, క్రైస్తవులు ఈనాడు "వాక్యభాగం ఎలా అధ్యయనం చేయాలి" లేదా "వాక్యమును ఎలా వ్యాఖ్యానించాలి" అన్న విషయాలను గురించి ధ్యానం చేస్తున్నప్పుడు సాధారణంగా వారు మొదటి దానిని (exegesis) విస్మరించి రెండవ దాని మీద (వ్యాఖ్యాన శాస్త్రం) దృష్టిపెడుతున్నారు.

*Eisegesis. "Eisegesis"* అన్న పదానికి "లోపలికి కొనిపోవడం" అని అర్థం. అంటే ఒక వ్యక్తి చెప్పదలుచుకున్న భావాన్ని వాక్య భాగములో పెట్టడం. అయితే "eisegesis"గా

చెప్తున్న దానిలో ఎక్కువ భాగం "exegesis."

*ప్రసంగ శాస్త్రం.* ప్రసంగశాస్త్రం అనేది ప్రసంగాలను తయారు చేసి ప్రసంగించే శాస్త్రం. మొదటిగా, ప్రసంగీకులు లేదా బోధకుడు వాక్య భాగాన్ని సరిగ్గా వివరించాలి. అంటే దాని స్వంత నేపథ్యములోనే దాన్ని అర్థంచేసుకోవాలి. తరువాతదిగా ఆ వాక్య భాగంలోని సత్యమును తన శ్రోతలకు ఎంత చక్కగా అందించగలడో చూసుకోవాలి. ఈ ప్రయత్నమే ప్రసంగ శాస్త్రం. Exegesis వ్యాఖ్యానశాస్త్రం లేదా అన్వయింపును నడిపిస్తూ అది ప్రసంగశాస్త్రం ద్వారా ఇతరులకు అందించబడుతుంది.

---

సూచనలు

[1]*American Heritage Dictionary,* 4th ed. (2001), s.v. "interpret." [2]Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth,* 3rd ed. (Grand Rapids, Mich.: Zondervan, 2003), 18. [3]NASBలో ఈ పదము "అర్థము" (యోహాను 1:42; 9:7). "అర్థము" (హెబ్రీయులకు 2:2) మరియు "అర్థము నివ్వడం" (1 కొరింథీయులకు 12:10; 14:26) వంటి పదాలతో వాడబడింది. మరియొక గ్రీకు పదం, *epilusis,* 2 పేతురులో 1:20లో "అర్థముగా" వాడబడింది. [4]Bernard Ramm, *Protestant Biblical Interpretation,* 3d rev. ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1970), 1. [5]Fee and Stuart, 15. [6]Ibid., 23.

# లేఖనముల వ్యాఖ్యానం యొక్క పని

| చదవడం ఎలా: | లక్ష్యం: | అడిగిన ప్రశ్నలు: |
|---|---|---|
| *వాస్తవికముగా* | *సమాచారం* | 1. *"ఈ వాక్యభాగం ఏమని చెప్తుంది?"* ముఖ్యమైన అంశాలు ఏమిటి? ఎవరు ఏమి చేశారు? (సుదీర్ఘ అన్వేషణ.) ఈ కార్యం ఎప్పుడు, ఎక్కడ ఎందుకు జరిగింది? ఈ పదాల అర్థం ఏమిటి? వాక్య వచనములు ఎలా కూర్చబడ్డాయి?(విస్తార వివరణ.) |
| *వ్యాఖ్యానసారముగా* జాగ్రత్తగా, అర్థవంతముగా, నేపథ్యపరముగా | *అర్థంచేసుకోవడం* | 2. *"ఈ వాక్య భాగం యొక్క అర్థం ఏమిటి?"* ప్రత్యేకించి, దీని వ్రాసిన వ్యక్తికి మరియు దీని మొదటి గ్రహీతులకు ఏ అర్థాన్ని ఇచ్చింది? ఇది వ్యాఖ్యానానికి అతి ప్రాముఖ్య అంశము. వాక్య భాగం యొక్క "అసలు అర్థము" దీని అర్థము. ఇందులో ఈ ప్రశ్నలుంటాయి. ఈ నేపథ్యంలో ఈ పదాల *అర్థం* ఏమిటి? ఇందులో చెప్పబడ్డ సమస్య ఏమిటి? ఇందులో పదాలు, వచనాలు "ఒకదానికొకటి ఎలా సంబంధించియున్నాయి"? |
| *ఆచరణాత్మకముగా* సిద్ధాంతపరముగా, వేదాంతపరముగా, ప్రసంగపరముగా | *అన్వయింపు* కార్యం: చేయడం, బోధించడం | 3. *"ఈ వాక్యం ఈనాడు ఎలా అన్వయించబడుతుంది?"* ప్రతి వాక్య భాగం ఏదో ఒక విధంగా అన్వయింపబడుతుంది అనే సాధ్యాసాధ్యాలున్నాయిందులో: (అ) చారిత్రకు సంబంధించిన వాక్యం, (ఆ) ఒక ఉదాహరణ లేదా ఉపమానం, (ఇ) దేవుడు, మానవుడు, సృష్టి. దేవుడు మానవునికి మధ్యగల సంబంధమును గురించిన సత్యం స్థాపించబడడం, (ఈ) నిబంధనకు అతీతమైన మాదిరి లేదా ఆజ్ఞ, లేదా (ఉ) తప్పునిసరియైన మాదిరి లేదా ఆజ్ఞ. |

ఇక్కడ ఈ క్రమం ముఖ్యము! వాక్య భాగమును ఖచ్చితంగా, సరియైన రీతిలో గ్రహించాలంటే ఒక వ్యక్తి ఈ మూడు ప్రశ్నలను ఇదే క్రమంలో వేసుకోవాలి. ఉదాహరణకు ప్రస్తుత కాలపు వేదాంత సమస్యకు, దాని పూర్వపర నేపథ్యమును గ్రహించకుండా దానికి ఒక లేఖనమును అన్వయించలేము.

| లేఖనాలతో సంభాషించే నైపుణ్యము | | |
|---|---|---|
| **చదవడం ఎలా:** | **లక్ష్యం:** | **అడిగిన ప్రశ్నలు:** |
| *ధ్యానపూర్వకముగా* | *ప్రేరేపణ* | *"ఈ వాక్య భాగం నాకు ఏమని చెప్తుంది?"* ఇది నన్ను ఎలా భావింపచేస్తుంది? ఈ సమయంలో ఈ వాక్య భాగం నాకు ఎలా సరిపోతుంది? ఇది నాకు దేనినైనా జ్ఞప్తికి తెస్తుందా? |
| లేఖనమునకు ప్రతిస్పందించే ఈ విధానంలో ఎంతో విలువ ఉంది. కానీ దీనిని "వ్యాఖ్యానించడం" లేదా "వాక్యార్థమును గ్రహించడంలో" భాగముగా చేయకూడదు. | | |